# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 249 పేజీలు - 6 బుధవారం 31 జూలై 2024




## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


- నా జన్మ ధన్యమైంది.. సీఎం రేవంత్ రెడ్డి
- రైతుల ఖాతాల్లో రూ.12,289 కోట్లు జమ
- సంతోషం వ్యక్తం చేసిన సీఎం రేవంత్
- రుణమాఫీ రెండో విడత నిధులు విడుదల
- రైతు ప్రయోజనాలే ముఖ్యమన్న సీఎం రేవంత్
- 10.84 లక్షల మంది రైతులకు రుణమాఫీ వర్తింపు
- రూ.లక్షన్నర లోపు రుణాలన్నీ మాఫీ
- ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన
- పేదలకు మేలు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





# ప్రజా ప్రభుత్వంలో రైతులకు మేలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** రాజకీయ ప్రయోజనాలు కంటే రైతు ప్రయోజనాలే ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీ వద్ద రెండో విడత రుణమాఫీ నిధులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ఇబ్బందులున్నా రెండో విడత రుణమాఫీ చేశామన్నారు. రుణమాఫీ చేయడంతో తమ జన్మ దన్యమైందన్నారు. ఎంత నష్టం వచ్చినా రైతులు వ్యవసాయం వదలడం లేదని గుర్తు చేశరు. రైతులను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటం కోసం రుణమాఫీ దోహదపడుతుందన్నారు. **రాహుల్ సంకల్పమే...** రైతు రుణమాఫీ రాహుల్ గాంధీ సంకల్పమే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రుణమాఫీ చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఎవరూ సంకించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ రైతుల పక్షమే అని నిరూపించిందని చెప్పారు. పంటల బీమా, ఆహార భద్రత పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ అని అన్నారు. బ్యాంకులతో వన్‌టైమ్ కాదు ఫుల్‌టైమ్ సెటిల్‌మెంట్ చేశామన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. **ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన : భట్టి...** తమ ప్రభుత్వం ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీ సాధ్యం కాదన్న నోరులు మూయించి అమలు చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. ఈ రోజు రూ.లక్షన్నర రుణాలను మాఫీ చేశామని తెలిపారు. రాహుల్ సంకల్పం వల్లే రుణమాఫీ అమలు చేశామన్నారు.**రూ.12,289 కోట్లు రుణమాఫీ..** ఈరోజు జరిగిన కార్యక్రమంలో రూ. 12,289 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సుమారు 10.84 లక్షల మంది రైతులకు రూ.లక్షన్నర రుణమాఫీ వర్తించిందన్నారు.

వివరాలు 2లో

## ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి: మోదీ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** త్వరలోనే ఆగస్టు 15 రానున్న నేపథ్యంలో దీని గురించి మోదీ ప్రస్తావించారు. గత కొన్నేళ్లుగా దేశంలో ప్రతి ఒక్కరిలోనూ దేశ పెరుగుతోందన్నారు. గతేడాది మాదిరిగానే ఈ సంవత్సవరం ఆగస్టు 15 కూడా ఘనంగా నిర్వహించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ పేరుతో ఈసారి ఆగస్టు 15న కూడా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకంతో సెల్ఫీని http://hargartiranga.com వైబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. దయచేసి ఈ సంవత్సరం కూడా ప్రజలు తమ సలహాలు, సూచనలు పంపాలన్నారు.



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** నిన్న శాసనసభ సుదీర్ఘంగా సాగిన నేపథ్యంలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుకు మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కీలక సూచన చేశారు. సమావేశాలకు తాము సహకరిస్తామని, వచ్చే సెషన్‌ను 20 రోజుల పాటు నిర్వహించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన అనంతరం సభాపతి ప్రసాద్ కుమార్ అనుమతితో ఈ సూచన చేశారు.ఒకేరోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభను మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు నడిపారని తెలిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నామన్నారు. కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారని.. వారూ మాట్లాడాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు.

వివరాలు 2లో

## సమావేశాలకు సహకరిస్తాం..వచ్చే సెషన్‌ను 20 రోజులు నిర్వహించాలి: కేటీఆర్




## జీఎస్టీ కుంభకోణాన్ని సీబీఐకి బదిలీ చేయాలి: రాజాసింగ్

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై30:** తెలంగాణ రాష్ట్రంలో తాజాగా వెలుగు చూసిన జీఎస్టీ కుంభకోణాన్ని సిఐడి నుంచి సిబిఐకి బదిలీ చేయాలని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను కోరారు. మంగళవారం అమిత్‌షాకు లేఖ రాశారు. తెలంగాణ వాణిజ్యపన్నుల శాఖ విభాగంలో రూ.1000 కోట్ల అవినీతి జరిగిందని నిర్ధారిస్తూ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో ఏ5గా రాష్ట్ర మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ పేరును పోలీసులు పేర్కొన్నారని అన్నారు.తాజాగా ఈ కేసును సీఐడీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలిసి జీఎస్టీ పన్ను ఎగవేతదారులకు సహకరించినట్టు అంతర్గత ఆడిటింగ్‌లో అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే సీఐడీ నుంచి సీబీఐకి ఈ కేసును అప్పగించాలని రాజాసింగ్ అమిత్ షాను కోరారు.

## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

### హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియామకం



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై30 :** తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను తెలంగాణ నియమించింది. ఇంతకు ముందు కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ

వివరాలు 2లో

## సుదీర్ఘ ప్రసంగాలు తగవు: స్పీకర్

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై30:** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు శాసనసభలో ప్రవేశపెట్టారు. మరో 19 పద్దులపై చర్చ చేపట్టారు. వ్యవసాయం, సహకార, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణం, పౌర సరఫరాలు, పశు సంవర్ధక, పర్యాటక, క్రీడాశాఖల పద్దులపై చర్చించారు. సోమవారం నాటి సమా వేశాలు మంగళవారం ఉదయం 3.15 గంటల వరకు జరిగాయనిస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రస్తావించారు. నిన్నటిలా సుదీర్ఘ ప్రసంగాలు చేయవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సబ్జెక్ట్‌పైనే మాట్లాడాలని కోరారు. సోమవారం విద్యుత్ అంశంపై శాసనసభలో వాడీవేడి చర్చ జరిగిన విషయం తెలిసిందే.

# పోడుభూమి నా తండ్రికి చట్టం కల్పించిన హక్కు: మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** శాసనసభ సమావేశాల్లో భాగంగా మంగళవారం శాసనసభలో చర్చసందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క తండ్రికి పోడు భూముల పట్టా ఇచ్చామన్నారు. పోడుభూముల పంపిణీలో గత ప్రభుత్వం అందరికీ న్యాయం చేసిందన్నారు. మంత్రి సీతక్క తండ్రికి సైతం తమ ప్రభుత్వమే పోడు భూమల పట్టాలు ఇచ్చిందన్నారు. గిరి వికాస్ పథకం కింద అన్ని ఎస్టీ కుటుంబాలకు రూ.2 లక్షలు ఇచ్చామని తెలిపారు. విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. గిరిజన రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని, గిరిజనుల కోసం అనేక పథకాలు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలకు ఏం చేయలేదన్నట్లుగా ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీల కోసం 2006లో పోడుభూముల చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా అనేక గిరిజనులకు లబ్ధి చేకురిందని తెలిపారు. పది ఎకరాల వరకూ గిరిజనులకు హక్కు వుందని , ఏది దానంగానో ,ఊరికనో రాదన్నారు. తాను ఎమ్మెల్యేకాకుముందు నుంచే అడవిని ఆధారంగా చేసుకుని జీవనం సాగించే కుటంబాలు తమవి అని తెలిపారు. నుంచే పదేళ్ల అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ఎస్టీలకు ఏం చేయలేదని, గులాబీ పార్టీ పదేళ్ల పాలనలో ఎంతమంది ఎస్టీలకు ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎస్టీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. పదేపదే తన తల్లిదండ్రలకు భూమి ఇచ్చామంటున్నారని, తన తల్లిదండ్రులకు చట్టప్రకారమే పోడుభూముల హక్కు వచ్చిందని స్పష్టం చేశారు. తమవి అడవిని ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలని, ఆ భూమిపై సంప్రదాయంగా వచ్చిన హక్కు అది అని సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమి కాదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు రైతుబంధు పథకం కింద నిధులు ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

## సొంత గూటికి చేరిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్....



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** కాంగ్రెస్‌కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి షాక్ ఇచ్చారు. తిరిగి బీఆర్ఎస్ గూటివైపే ఆయన అడుగులు పడుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో కేటీఆర్‌తో సమావేశమయ్యారు కృష్ణమోహన్ రెడ్డి. ఈ నెల 6న కాంగ్రెస్‌లో చేరిన కృష్ణ మోహన్ ఇప్పుడు దాన్ని ఖండిస్తున్నారు. తాను ఇప్పటికే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని..కాంగ్రెస్‌కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి షాక్ ఇచ్చారు. తిరిగి బీఆర్ఎస్ గూటివైపే ఆయన అడుగులు పడుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో కేటీఆర్‌తో సమావేశమయ్యారు కృష్ణమోహన్ రెడ్డి. ఈ నెల 6న కాంగ్రెస్‌లో చేరిన కృష్ణ మోహన్ ఇప్పుడు దాన్ని ఖండిస్తున్నారు. తాను ఇప్పటికే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీ మారలేదని స్పష్టం చేస్తున్నారు. తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని, ఆరోజు తన మెడలో ఉన్నది దేవుడి గుడికి సంబంధించిన కండువా అని కొత్త వాదన వినిపించారు. త్వరలోనే తాను కేసీఆర్‌ను కూడా కలుస్తానని చెప్తున్నారు. పార్టీ మారిన కృష్ణమోహన్‌రెడ్డి ఎందుకు యూటర్న్ తీసుకున్నారు.. నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులతో ఆయన వర్గం కలుపుకుని వెళ్లడంలో ఏమైనా ఇబ్బంది వచ్చిందా.. మరేదైనా కారణమా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమకారులే: పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** శాంతి భద్రతల విషయంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా బీఆర్ఎస్ నాయకు లు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన సభలో ఆయన మాట్లాడుతూ విపక్ష సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష నాయ కులు అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞ ప్తి చేశారు. కాంగ్రెస్ 70వ దశకంలోనే నవోదయ పాఠశాలలు, గురుకులాలను ప్రారంభించిందని తెలిపారు. వాటిల్లో చదివిన వారు చాలామంది ఉన్నతస్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. జీవచ్ఛవంలా ఉన్న ఆర్టీసీని తాము ముందుకు తీసుకు వెళుతున్నామన్నారు. ఆర్టీసీ చక్రం నడవదని గతంలో చెప్పిన బీఆర్ఎ స్ ఇప్పుడు అదే సంస్థపై మొసలి కన్నీరు కారుస్తోందని విమ ర్శించారు. ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమకారులే అన్నా రు. వారిని కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదే అన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతులకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

ఆగస్టులోగా మూడో విడత రుణమాఫీ అవుతుందని చెప్పారు. జిల్లాల వారీగా రుణమాఫీ వివరాలను ఆయన ప్రకటించారు. మంత్రులు ఉత్తమ కుమార్, రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. **జిల్లాల వారీగా...** జిల్లాల వారీగా చూస్తే... నల్లగొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు , నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు, సిద్దిపేట జిల్లాలో 27వేల 875 రైతులకు 277 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. ఖమ్మం జిల్లాలో 33వేల 942రైతులకు 262 కోట్లు, రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు, మెదక్ జిల్లాలో 22వేల 850మంది రైతులకు 216 కోట్లు, వికారాబాద్ జిల్లాలో 23వేల 912మంది రైతులకు 240 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో 22వేల 253మంది రైతులకు 219 కోట్లు, నిజామాబాద్ జిల్లాలో 23వేల 769మంది రైతులకు 219 కోట్లు, కరీంనగర్ జిల్లాలో 21వేల 785మంది రైతులకు 207 కోట్లు జమ చేసింది. కామారెడ్డి జిల్లాలో 24వేల 816మంది రైతులకు 211 కోట్లు, నిర్మల్ జిల్లాలో 18వేల 728మంది రైతులకు 196 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 18వేల 127మంది రైతులకు 177 కోట్లు విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలో 17వేల 903మంది రైతులకు 169 కోట్లను రుణమాఫీ కింద ప్రభుత్వం జమ చేసింది.



## సమావేశాలకు సహకరిస్తాం..వచ్చే సెషన్‌ను 20 రోజులు నిర్వహించాలి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా రోజుకు 2 లేదా 3 పద్దులపై చర్చ పెట్టాలని కోరుతున్నామన్నారు. రేపు ద్రవ్య వినిమయ బిల్లు పెడుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశాలు అయిపోయాయని కానీ వచ్చే అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే సెషన్‌ను అవసరమైతే 20 రోజులు పెట్టాలన్నారు. తమ వైపు నుంచి తప్పకుండా సహకారం ఉంటుందన్నారు.

## త్వరలో రేషన్ కార్డులు జారీ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** అర్హులందరికీ త్వరలోనే రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 1వ తేదీన కేబినెట్ భేటీలో విధివిధానాలు ఖారారు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వనున్నట్లు వివరించారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ రూ.500 సిలిండర్ ఇస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ రేషన్ కార్డుపై అడిగిన ప్రశ్నకు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారు. మంగళవారం పౌరసరఫరాలశాఖ పద్దులపై వాడివేడి చర్చలు జరిగాయి. **రేషన్ కార్డులపై గంగుల...** కెసిఆర్ చర్యలతో రాష్ట్రంలో ధాన్యం గణనీయంగా పెరిగిందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖ ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయలేదని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల కోసం గ్లోబల్ టెండర్లు ఎందుకు పిలవలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సన్నబియ్యం టెండర్లు రద్దు చేశారా? లేదా అని ప్రశ్నలు వేశారు. కొత్త రేషన్ కార్డులు అన్నారు, ఎప్పుడు ఇస్తారని అడిగారు. కరీంనగర్ పర్యాటక ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి పూర్తి చేయాలని కోరారు. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోస్తే సాగు, తాగునీటి ఇబ్బందులు రావని మాజీ మంత్రి గంగుల కమలాకర్ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. శాసనసభలో సోమవారం నుంచి గరంగరం చర్చలు జరుగుతున్నాయి.

## సిఎం రేవంత్ అపాయింట్‌మెంట్ ఇస్తే మాట్లాడడానికి రెడీ:తమ్మారెడ్డి భరద్వాజ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చుతామని గతంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ స్పందించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము సిఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించామని రెండు, మూడుసార్లు అపాయింట్‌మెంట్ కోసం అడిగామని కానీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. సిఎం రేవంత్ అపాయింట్‌మెంట్ ఇస్తే వెళ్లి మాట్లాడటానికి రెడీగా ఉన్నామని ఆయన తెలిపారు. గద్దర్ గొప్ప వ్యక్తి ఆయన పేరుమీద అవార్డులు తీసుకోవడానికి ఎవరికీ అభ్యంతరం లేదని ఆయన ప్రకటించారు.కాగా, అంతకుముందు గద్దర్ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు తెలుగు చిత్ర పరిశ్రమ స్పందన లేకపోవడంపై సిఎం రేవంత్ రెడ్డి అసంతృప్తికి లోనయ్యారు. సోమవారం సాయంత్రం సినారె జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమపై తొలిసారి అసంతృప్తి వెళ్లగక్కారు. ఈ ఏడాది జనవరిలో నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మారుస్తామని ఆయన ప్రకటించారు. గద్దర్ అవార్డుల కార్యక్రమాన్ని ఎలా అమలు చేయాలన్న దానిపై అభిప్రాయాలు, సూచనలు అందించాలని మరోసారి పరిశ్రమ పెద్దలకు సూచనలు చేశారు.

## బిఆర్ఎస్ బాటలో కాంగ్రెస్:ఏలేటి మహేశ్వర రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకే బిఆర్ఎస్ అక్కడ కూర్చొందని, ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ నడవటం బాధాకరమని బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ రుణ మాఫీ కి 30 వేల కోట్లకు పైగా బడ్జెట్ అవసరమని, కాని అంత బడ్జెట్ రుణమాఫీకి కేటాయించలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పిన లెక్కల ప్రకారం 70 లక్షల మంది రైతులు తెలంగాణలో ఉన్నారని, కాని ఇందులో కోత విధించినట్లు తెలుస్తోందన్నారు. ఏ ప్రాతిపాదికన రైతులను ఎంపిక చేశారని ఆయన ప్రశ్నించారు. వరంగల్ సభలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని ఒప్పుకున్నారని, మెలికలు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఏడాది రైతు బంధు పడలేదని, సీజన్ రైతు బంధు విడుదల చేయాలని కోరారు. రైతు బందుకు , రైతు భరోసా కు వేర్వేరు నిధులు కేటాయించాలన్నారు. రైతు భరోసాపై అసెంబ్లీ లో చర్చ పెడతామని ముఖ్యమంత్రి చెప్పారని, చర్చ ఎప్పుడు పెడతారో చెప్పాలని కోరారు. కౌలు రైతుల గోస పట్టించుకునే నాథుడే లేరని, తెలంగాణలో దాదాపు 15 లక్షల కౌలు రైతు లు ఉన్నారని, వారు మీరిచ్చిన హామీతో మీకు ఓటేశారని మహేశ్వర్ రెడ్డి అన్నారు.

## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్‌ను ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని చైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ చైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది.

# వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

### - అన్ని రాయితీలు వారికి ఇవ్వాలి: కూనంనేని



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** వ్యవసాయానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రైతులు పండించే పంటపై ఆధారపడే ప్రతి ఒక్కరూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. నిరాదరణకు గురై అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా భావించాలని, పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. నీటిపారుదల శాఖకు రూ.వేల కోట్లు ఖర్చుపెడుతున్నా.. రైతులకు నీరు అందడం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 158 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్‌కు రైస్ మిల్లర్లు రూ.53 వేల కోట్లు బకాయిలు ఉన్నట్లు చెప్పిన సంబంధిత శాఖ మంత్రి, రూ 3 వేల కోట్లు రికవరీ చేస్తున్నామని అంటున్నారని సిర్పూర్ భాజపా ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. ఈ అంకెల గాడరీ మధ్య మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు. దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ ఉత్తరతెలంగాణ మీద కూడా చూపాలని డిమాండ్ చేశారు. వార్ధా లేదా తుమ్మిడిహట్టీ వద్ద ప్రాజెక్టును నిర్మించవచ్చని, దీనికి కేంద్రం కూడా సహకరిస్తుందని చెప్పారు. అవసరమైతే 8 మంది భాజపా ఎమ్మెల్యేలంతా వచ్చి ఒప్పిస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కక్ష కట్టారని, జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో మహారాష్ట్రలో కలపాలని హరీశ్‌బాబు డిమాండ్ చేశారు.

# వణుకుతున్న గిరిజన పల్లెలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** పోలీస్ బలగాలు అడవిని జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని అడవులను పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఓవైపు మావోయిస్టుల వారోత్సవాలు మరోవైపు పోలీసుల కూంబింగ్ కొనసాగుతుంది. తెలంగాణ సరిహద్దు గ్రామాలతో పాటు అడవులను పోలీసులు గాలిస్తున్నారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు కూంబింగ్ ను కట్టుదిట్టం చేశారు. జూలై 28వ తేదీ నుండి ఆగష్టు 3 వ తేదీ వరకు అమరవీరుల వారోత్సవాలు జరగనున్నాయి. మావోయిస్టు పార్టీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. మావోయిస్టులకు పట్టున్న తెలంగాణ సరిహద్దు ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర అడవుల్లో రెడీమేడ్ స్తూపాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అంతేకాకుండా అమరవీరుల వారోత్స కార్యక్రమాలైన సమావేశాలకు గిరిజనులను ఆహ్వానిస్తారు. ఈ నేపథ్యంలో పోలీస్ బలగాలు అప్రమత్తమై అడవులను, అటవీ గ్రామాలను జల్లెడ పడుతున్నారు. గిరిజన గ్రామాలు, గుడాల ప్రజల పై పోలీస్ లు డేగ కన్ను వేశారు. వారి కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలపై నిఘా పెంచారు. మావోయిస్టు సానుభూతి పరులకు పోలీసులు తీవ్ర హెచ్చరికలను జారీ చేశారు. మావోయిస్టుల అమరవీరుల వ్వారోత్సవాలను భగ్నం చేయడానికి ప్రత్యేక వ్యూహంతో పోలీస్ బలగాలు వ్యవహరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగార్ పేరుతో చేపట్టిన ఆపరేషన్ లో మావోయిస్టు చరిత్రలో ఈ ఏడాది జరిగిన నష్టం ఎప్పుడు జరగలేదు. గడిచిన ఏడు నెలల్లో సుమారు రెండు వందల మంది మావోయిస్టులు ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో మృతి చెందడం జరిగింది. ఓవైపు వారోత్సవాలు. మరో వైపు వర్షాకాలం మావోయిస్టులకు కలిసి రానుండడంతో పోలీస్ లపై ప్రతీకార దాడులకు దిగే అవకాశం ఉండడంతో పోలీస్‌లు అప్రమత్తమయ్యారు. మావోయిస్టులు తెలంగాణ ప్రాంతంలోకి వచ్చే అవకాశం ఉందనే నిఘా వర్గాల హెచ్చరికలతో ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దుల్లో పోలీస్ కూంబింగ్ చేస్తున్నారు. వారం రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా సరిహద్దుల్లోని గుండాల మండలం దామరతోగు అడవుల్లో కూంబింగ్‌కు వెళ్లిన స్పెషల్ పార్టీ పోలీసులకు మావోయిస్టు లకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో దళ సభ్యుడు నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందారు. దీంతో పోలీస్ లు అప్రమత్తమయ్యారు. మావోయిస్టుల అమరుల వారోత్సవాలు.. మరోవైపు పోలీస్ బలగాలు అడవులను జల్లెడ పడుతున్న నేపథ్యంలో ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో ఏ సమయంలో ఏం జరుగుతుందనే టెన్షన్ వాతావరణం నెలకొంది.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన తహసీల్దార్



**తొలి అక్షరం/జడ్చర్ల,జూలై30:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డ కు పెళ్లి కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న కల్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం జడ్చర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశానుసారంగా స్థానిక ఎమ్మార్వో సత్యనారాయణ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ నాయకులు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షుడు మిన్ హాజ్ మాట్లాడుతూ..నిరుపేద కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు.మహిళలను అన్ని విధాలా రంగంలో కూడా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించారు అని మిన్ హాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు మిన్ హాజ్,బుక్క వేంకటేష్,మాలిక్ షాకిర్,రవిశంకర్,ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా మాదారపు శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/ చెన్నారావుపేట, జూలై30:** వరంగల్ జిల్లా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా మాదారపు శ్రీనివాస్ ను ఎన్నిక చేసినట్లు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొలి అక్షరం పత్రిక విలేఖ రిగా పనిచేస్తూ తనదైన శైలిలో వార్తలను వ్రాస్తూ సమాజం లోటుపాట్లను తెలిసిన వ్యక్తిగా వరంగల్ జిల్లా సోషల్ మీడియా లో తనదైన ప్రతిభను కనబడుస్తారని నమ్మకంతో మాదారపు శ్రీనివాసును ఎన్నిక చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన మాదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ...తనకు ఇంతటి బాధ్యతను అప్పగించిన జిల్లా సమాచార హక్కు చట్టం ప్రతినిధులకు,రాష్ట్ర,జాతీయఅధ్యక్ష,కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాపన్నపేట ఉన్నత పాఠశాలలో తిథి భోజనం



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై30:** పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం తిథి బోజన్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాపన్నపేట ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో మల్లంపేట గ్రామానికి చెందిన సాయినాథ్ రావు స్వీట్ల దాతగా వ్యవహరించారు.ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ చేతుల మీదుగా స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత సాయినాథ్రవ్,పాఠశాల హెచ్ఎం మహేశ్వర్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశానుసారం తిథి భోజనం అందించామని, మధ్యాహ్న భోజనంలో పోషకాహారం ఉండేలా తిథి భోజనం ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశం, నాగరాజు,అనిల్, అంజాగౌడ్,ప్రవీణ్,కృష్ణ కాంత్,కిషన్,మోహన్ రావు, నర్సింలు,రియాజ్,నింగప్ప,యాదయ్య పాల్గొన్నారు.



# చలో ఢిల్లీకి సన్నద్ధమవుతున్న ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు

**- మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),జూలై30:** ఖమ్మం జిల్లా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుండి మాల మహనాడు ఆధ్వర్యంలో ఎస్సీ ఏబీసీడీల వర్గీకరణను వ్యతిరేకిస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా మాలలు వేల సంఖ్యలో కదులుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాలల సత్తా నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని గుంతేటి వీరభద్రం అన్నారు.మాలలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలలో తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బంధు కార్యక్రమంలో గాని దళితులకు మూడెకరాల భూమి స్కీం లో గాని ఎస్సీ కార్పొరేషన్ లోన్ విషయంలో గాని తీవ్ర నష్టం జరిగిందని అన్నారు.ఈ ప్రభుత్వంలోనైన మాలలకు తగు న్యాయం జరిగే విధంగా మాలలు మేలుకోవాలని గుంతేటి వీరభద్రం పిలుపునిచ్చారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఉండబడినటువంటి ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో ఏబిసిడిల వర్గీకరణ చేస్తామని మాదిగ సామాజిక వర్గాన్ని తప్పు దోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారని వీరభద్రం అన్నారు.ఎస్సీ కులాలలో ఉండబడినటువంటి ఐక్యతను దెబ్బతీస్తున్నారు తప్ప ప్రభుత్వం ద్వారా అందాల్సినటువంటి నిధులను పక్కదారి పట్టిస్తున్నారు అని అన్నారు.భారత రాజ్యాంగం రాయబడిన కాలం నాటికి షెడ్యూల్డ్ కులాల జనాభా ఆ నాటికి చాలా తక్కువ కాని నేటికీ 2024 సంవత్సరానికి ఎస్సీ కులాల జనాభా అధిక సంఖ్యలో పెరిగింది.విద్యా రంగాలలో పై చదువులు చదివి నిరుద్యోగులుగా లక్షల సంఖ్యలో ఉన్నారు షెడ్యూల్ కులాల వారికి కావాల్సింది రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని గుంతేటి వీరభద్రం పేర్కొన్నారు. ఈ హక్కుల కోసం షెడ్యూల్ కులాల వారు ప్రభుత్వ వ్యవస్థ పైన ఎక్కడ ఉద్యమాలు చేస్తారోనని అధికారంలో ఉండబడినటువంటి ఆధిపత్య కుల నాయకులు విభజించి పాలించే విధానాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.ఈ విషయాలను మా తోటి సహచరులు మిత్రులైన మాదిగ సోదరులు పాలకవర్గాల మోసాలను గమనించి ఐక్య ఉద్యమాల కోసం ముందుకు రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు,ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య,మెట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతుల ముఖాల్లో ఆనందం చూస్తున్నాం

**- రైతు రుణమాఫీ పట్ల తెలంగాణ సర్కార్‌కు కృతజ్ఞతలు**

**- మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై30:** అనుకున్న సమయం కంటే ముందుగానే రైతులకు రుణమాఫీ చేయడంతో రైతుల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నామని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మంగళవారం తెలంగాణ ప్రభుత్వం రెండవ విడత రైతులకు రూ. 1.50ల లోపు రుణమాఫీ చేయగా, నేరుగా రైతుల ఖాతాలోకి నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మరోసారి నిరూపించిడం జరిగిందన్నారు.రైతు రుణమాఫీ అమలు చేసి రైతుల పక్ష ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సాటి చెప్పారని అన్నారు.రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీ ఓ చరిత్ర అని, ఆ పథకం అమలు చేసే ధైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. ఒక వైపు ప్రకృతి వర్షాల రూపంలో రైతులకు ఆనందాన్ని ఇస్తుంటే మరో వైపు తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ తో రైతులు మరింత సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వం వంటకాలల పాటు చల్లగా ఉండాలని రైతులు కోరుకుంటున్నారని తెలిపారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- నేడు లక్షన్నర వరకు రుణమాఫీ**

**- ఆరు గ్యారెంటీలు అమలు పట్ల వర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**

**- మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై30:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో ముందంజలో ఉందని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్ అన్నారు. రైతు ఋణమాఫీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో భాగంగా రెండు లక్షల రుణమాఫీని చేయబోతున్నామని తెలిపారు, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేదీ లోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు.రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వడ్డీలకుకూడా సరిపోలేదని విమర్శించారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేడు లక్షన్నర ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరుగిందని,ఆగస్టు లో రెండు లక్షల వరకు వచ్చే నెల మొదటి వారానికి రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారని తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల ముందస్తు అరెస్టు

**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై30:** ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల రాష్ట్ర కమిటి మంగళవారం నాడు అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో పాపన్నపేట మండల సమగ్ర శిక్ష ఉద్యోగులను పాపన్నపేట పోలీసులు అర్ధ రాత్రి 11 గంటలకు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.గత ప్రభుత్వ హయాంలో తమ డిమాండ్లను నెరవేర్చాలని పలుమార్లు నిరసనలు,ధర్నాలు వ్యక్తం చేయగా ప్రతిపక్షంలో ఉన్న పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క తమ సంఘీభావన్నీ వ్యక్తం చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పే స్కెలు ఇచ్చి ,రేగులరైజ్ చేస్తామని తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు కానీ ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని మెదక్ జిల్లా ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు.కావున ఇప్పటికైన గౌరవ ముఖ్యమంత్రి మినిమం టైమ్ స్కెలు తో పాటు రేగులరైజ్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ముందస్తు అరెస్టు అయిన వారిలో సమగ్ర శిక్ష మెదక్ జిల్లా జేఏసి అధ్యక్షులు రాజు,జెఏసి ప్రధాన కార్యదర్శి ఎండి పాషా, ఎస్ఎస్ఏ ఉద్యోగులు దేవయ్య,నవాజ్ రెడ్డి, నవీన్, ఎగొండ.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

**- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి - ఏబీవీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్**



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై30:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 7 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం పాపన్నపేట మండల కేంద్రంలో అభావిప మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఉచితాలకు కాకుండా విద్యార్థుల పక్షాన కూడా ఉండి స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.అలాగే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలన్నారు. గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించి నాణ్యమైన భోజనం, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అభావిప మండల నాయకులు రాజు, శ్రీకాంత్,కళాశాల విద్యార్థులు తేజ,రాజ్ కుమార్, నవీన్,మల్లేశం,భవాని,శ్రీ వర్ష,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# డప్పు బాబును వరించిన "నంది అవార్డు"

**- తెలంగాణ ఉద్యమంలో డప్పు బాబు పాత్ర కీలకం - జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల శ్రీరామగిరి గ్రామస్తుల అభినందనలు**



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై30:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన ప్రముఖ రాష్ట్ర స్థాయి డప్పు కళాకారుడు పెరుమాండ్ల బాబు (డప్పు బాబు) జాతీయస్థాయిగౌతమి నంది మయూర పురస్కారం -2024 'బంగారు నంది' అవార్డును అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో గౌతమేశ్వర గోసంరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన బంగారు నంది పురస్కార సభలో విశ్వవిఖ్యాత ఎస్వీఆర్ వెంకటేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.డప్పు వాయించడంలో తనదైన ముద్రను వేసుకున్న బాబు డప్పునే "డప్పుబాబు"పేరుగా మలుచుకున్న బాబు ప్రముఖ కళాకారుడు తెలంగాణ జానపద కళాకారులు దివంగత సాయి చందు టీంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తో పాటు గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా సాయి చందు కు ప్రధాన అనుచరుడిగా సాంస్కృతిక కార్యక్రమాలలో డప్పు కొట్టి ఎన్నో వేదికలను పంచడమే కాకుండా తన ప్రతిభ కనబరిచారు. బాబు ప్రస్తుతం మేడ్చల్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి సంస్థలో పనిచేస్తున్నాడు. కడు పేదరికంలో జన్మించిన బాబు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం పల్లెటూరినుండి జాతీయ స్థాయిలో అవార్డు తీసుకోవడంపట్ల అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు,వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు, కవి రచయిత జానపదకళారులు బొమ్మిడి వినోద రెడ్డి,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ బాబును అభినందించారు.

# రైతుల సమస్యలపై కలెక్టర్‌కి లేఖ రాసిన మాజీ ఎంపీపీ జక్కా అశోక్



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై30:** మండల కేంద్రంలోని జక్క అశోక్ మాజీ ఎంపీపీ జల్లి రైతు సొసైటీలో పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కి అందించారు.వివరాల్లోకి వెళితే 2012 2013 సంవత్సరం లో 3786 గాను సభ్యత్వం ఉన్న రైతులకు రుణం అందజేయ లేదు అని సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతులకు రుణం లేకుండా వారికి డబ్బులు అదనంగా ఇవ్వడం లేదు అని గతంలో నే రుణం ఇచ్చి ఉంటే ఇప్పుడు రుణమాఫీ వర్తించి రైతులకు లబ్ధి పొందేవారు అని ఇప్పుడు సొసైటీలో ఏడు ఎనిమిది కోట్ల రూపాయలు నిల్వ ఉండేదని కొత్త సభ్యులకు రుణాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా రైతులను ఇబ్బంది పెడుతున్నారని తెలియజేస్తూ కలెక్టర్ కి లేఖను రాయడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకై దశల వారి ఆందోళన

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై30: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై జరుగు దశల వారి ఆందోళనలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.నేడు మహబూబాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీని అమలు చేయడంలో అనేక లోపాలను జరుగుతున్న వాటిని సరి చేయడం లేదన్నారు. నేడు చేసిన రెండో విడత రుణమాఫీలో సైతం వేల మంది అర్హులైన రైతులకు లిస్టులో పేర్లు రాలేదని అన్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇస్తామని చెప్పిన మాట బుట్ట దాఖలు అయిందని, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల ప్రభుత్వ సహాయం చేస్తానన్న హామీ బడ్జెట్లో అమలు చేయటం లేదటే ఇల్లు నిర్మాణం కై సహాయం చేయటం లేదనే విషయాన్ని చెప్పగానే



చెప్పారని అన్నారు.వివిధ ప్రభుత్వ శాఖలను ఖాళీలను భర్తీ చేయడానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన మాటలు ఆచరణ రూపం దాల్చడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రవి డిమాండ్ చేశారు.విద్య రంగానికి కేటాయింపులు గత ప్రభుత్వాల బాటలోనే నడిచి ఫీజు రియంబర్స్మెంట్ గాని,స్కాలర్షిప్లు మెస్ ఛార్జిల పెంపు కోసం గాని కేటాయింపులు చేయలేదని అన్నారు.మహిళా గ్రూపులకు జీరో వడ్డీ రుణాలు స్వయం సహాయక బృందాలు ద్వారా ఆర్థిక స్థలం మన కోసం చేయాల్సిన కృషిని చేయటం లేదని అన్నారు. ఒక మాటలో చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల అమలుకు పూలుకోవటం లేదని అన్నారు.దానికి నిరసనగా సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంధా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు1న మండల కేంద్రాలలో, ఆగస్టు 8న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి,ఆగస్టు 21న చలో హైదరాబాద్ నిర్వహిస్తా ఉన్నామని రవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీల అమలు కోసం నిర్దిష్టమైన విధివిధానాలను ప్రకటించకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రవి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం,డివిజన్ నాయకులు కందాల రంగయ్య,యాదయ్య,భాస్కర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమానికి ముందస్తు అరెస్టు

**- ఉద్యోగ కార్మికులకు గత 40 సంవత్సరాలుగా భద్రత కరువైపోయింది - మండల అధ్యక్షులు భూక్యా నరేష్**

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ యూనియన్ నెక్కొండ మండల అధ్యక్షులు భూక్యా నరేష్ ను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది, చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాడుతుంటే ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగింది ఈ అరెస్టులను ఖండిస్తూ భూక్యా నరేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కరువైందని పాలకుల ఎందరో మారినా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు



బతుకులు మారలేదని బానిసలుగా చూస్తున్నారని గత ప్రభుత్వం 51 జీవో తీసుకువచ్చి మల్టీపర్పస్ వర్క విధానం ద్వారా సమయపాలన లేకుండా అందరూ అన్ని పనులు చేయాలని నిబంధనాల నైపుణ్యం లేని పనుల వల్ల చాలామంది చనిపోవడం జరిగింది గత ఎనిమిది తొమ్మిది నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపులు చేయాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వరకు విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శి నియమించాలి పంచాయతీల్లో పని చేయించుకున్న అర్హత కలిగిన ఇతర సిబ్బందిని గుర్తించి పర్మినెంట్ చేయాలి పంచాయతీ సిబ్బంది అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం 5 లక్షల రూపాయలు అమలు చేయాలని ప్రమాశాతం మరణించిన కార్మికులకు పది లక్షల రూపాయలు కలిగించాలని పంచాయతీ సిబ్బందికి దహన ఖర్చులకు వచ్చే పదివేల రూపాయలను 30 వేలకు పెంచి అమలు చేయాలని పిఎఫ్ ఈ ఎఫ్ ఐ సౌకర్యం కలిగించాలని డిమాండ్ చేయడం జరిగింది.

# వెంకన్న(పోలీస్) కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

**- భద్రమ్మ పార్థీవ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన పలువురు నేతలు,ఉద్యోగస్తులు**

**- గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం సభ్యుడు కౌశిక్‌కు రూ.2500 ఆర్థిక సహాయం అందజేత**

**- గౌడ్‌ల ఐక్యతే ధ్యేయం-సంఘం అధ్యక్షులు కూటికంటి మధు**



తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై30: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కందునూరి భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భద్రమ్మ పార్థీవ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుమారుడు వెంకన్న ను,సంఘ సభ్యుడు కౌశిక్ ను పరామర్శించారు. అనంతరం గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం తరుపున 2500 రూ.ఆర్థిక సహాయం ను అధ్యక్షులు కూటికంటి మధు కమిటీ సభ్యుల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ్ కౌండిన్య సంఘం గౌరవ సలహాదారులు కందునూరి వెంకన్న ఏఎస్సై,కోశాధికారి వేముల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కందునూరి శ్రీను, గండు అజయ్,గడ్డం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి గండి అశోక్,సంయుక్త కార్యదర్శి కూటికంటి కిరణ్ ,గండు నాగన్న,కందునూరి సారయ్య,వద్దిరాజు పెద్ద వెంకన్న,శీలం మధు సూదన్ రెడ్డి,కందునూరి ఆగన్న,పరుపాటి రాజేందర్, పలువురు నేతలు,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# లక్షన్నర రుణమాఫీతో.... అన్నదాత కండ్లలో ఆనందం

**- మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు**



తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై30: ప్రభుత్వం చేపట్టిన బ్యాంకుల రుణాఫిలో భాగంగా లక్షన్నర ఋణ మాఫీతో అన్నదాత కండ్ల లో ఆనందం వెల్లివిరిసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళ వారం రెండవ విడుత రుణామాఫిని ప్రకటించిన సందర్భంగా ఆయన తొలి అక్షరం తో మాట్లాడుతూ రైతుల ఇండ్లలో పండుగ వాతావరణం కన్పడుతున్నదని,రైతురుణమాఫీతో తన జన్మధన్యం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతూ తుండగా ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వం పై అవాక్కులు చివాక్కులు పల్కడం వారి అజ్ఞానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర మంతా రుణాల మాఫీతో పండగ వాతావరణం నెలకొందన్నారు.లక్షన్నర రూపాయల వరకు రుణాలను మాఫీ చేసిన రేవంత్ రెడ్డి ఓట్ల కోసమో..ఎన్నికల కోసమో రైతు రుణమాఫీ చేయడం లేదని,ఒకేసారి రైతుల కోసం 31వేల కోట్లు బ్యాంకులకు చెల్లించిన రికార్డు తమ ప్రభుత్వానిదన్నారు.ఈ రెండు నెలలు చరిత్రలో నిలిచి పోతాయని గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభం లో కూరుకుపోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో రెండో విడతగా రూ .6,190 కోట్లు మాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజన్నారు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకుఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# పద్మానగర్ ఎక్స్ రోడ్డులో వాహనాల తనిఖీ

తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, జూలై 30 : నగరంలోని పద్మానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసు అధికారులు, ఇందులో ముఖ్యంగా నెంబర్ ప్లేట్ టాంపరింగ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ మరియు హెల్మెట్ లేకుండా బైక్లు నడిపే వారికి జరిమాన విధించారు, కరీంనగర్ రెండవ టౌన్ సర్సిల్ ఇన్సీపెక్టర్ పి. విజయ్ కుమార్, ఎస్ ఐ. చిన్న నాయక్, మరియు కానిస్టేబుల్, హెూంగార్డులు, పాల్గొన్నారు, రెండవ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కూడళ్లలో వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందనీ చెప్పారు, నేరాల నియంత్రణకు వాహనాల తనిఖీ ఉపయోగ పడుతుందని తెలిపారు, మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని చెప్పారు,ఒక వేళమైనర్లువాహనాలునడిపితే కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు,



# లయన్స్ క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం...

తొలి అక్షరం/కరీంనగర్, జులై30: లైన్స్ క్లబ్, కరీంనగర్ గోల్డెన్ శాతవాహన క్లబ్ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం క్లబ్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది దీనికి సభాధ్యక్షులుగా క్లబ్ అధ్యక్షులు మానువాడ శంకర్ వ్యవహరించారు ఈ సమావేశంలో సభ్యత్వ రుసుము ఈ రెండు నెలల్లో జరిగినటువంటి వివిధ కార్యక్రమాలు వచ్చే రెండు నెలల్లో నిర్వహించే కార్యక్రమాలు వనమహోత్సవము క్లబ్ లక్ష్యాలైన ఆకలి నివారించుట ప్రకృతి పర్యావరణ రక్షణ అందత్వ నివారణ క్యాన్సర్ నివారణ నివారణ తదితర లక్ష్యాలను అనుగుణంగా పనిచేయాలని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నానువాల గిరిధర్ రావు ట్రెజరర్, కుంభోజు రమేష్ మార్కెటింగ్ ఆఫీసర్, బిరుదుల ప్రవీణ్ కుమార్ డైరెక్టర్, బండారి గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు మనవాడ వనజ, తదితరులు పాల్గొని అనేక సూచనలు సలహాలు అందించారు.




# ఏడుపాయల హుండీ ఆదాయం రూ.50.28 లక్షలు



తొలి అక్షరం/పాపన్నపేట,జూలై30: ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానం నందు ఆలయ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, కార్యనిర్వహణాధికారి డి.కృష్ణ ప్రసాద్,దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు,పాలకమండలి సభ్యులు,సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు చేపట్టారు.70 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.50 లక్షల 28 వేల 595 రూపాయలు సమాకూరింది. ఆలయ ధర్మకర్తలు ఆలయ సిబ్బంది,పాపన్నపేట ఎస్ఐ నరేష్,సిబ్బందిలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్



తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై30: రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష 50 వేల రూపాయల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి,తెలంగాణ మంత్రి వర్గానికి, మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఇనుగుర్తి మండల రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేసిన ఇనుగుర్తి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్ ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల లోపు రుణమాఫీని విడతల వారీగా మొదటి విడత 1 లక్ష రూపాయలు,రెండో విడతలో 1,50,000 రూపాయల రుణమాఫీనీ మంగళవారం రోజున మాఫీ చేశారు. త్వరలోనే ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ కూడా మాఫీ చేస్తారని అన్నారు.

# గిరిజన సమస్యలపై హుస్సేన్ నాయక్ కలెక్టర్ ఆఫీస్‌కు రాక

**- సమస్యలున్న గిరిజనులు ఈ నెల 1న హాజరు కావాలి**

**- బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు గౌడ్**



తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై30: ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు పంజాల దేవరాజు గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలంలోని గిరిజనులకు ఏ సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత ఆధారాలతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి హుస్సేన్ నాయక్ ను సంప్రదించాలని కోరారు.సమస్యలను కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తారని చెప్పారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అర్‌టీసి బస్సు పాసులు పంపిణి

తొలి అక్షరం/మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా,జులై 30:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాగారం బిజెపి నాయకులు మామిడి జంగారెడ్డి తడిసిన సూర్యశేఖర్ రెడ్డి పోతం షెట్టి వెంకటేశ్వర్ రావు,(పి వి అర్ )కర్ర వెంకటేశ్వర్ పటేల్,జూపల్లి నరేష్ మలిరెడ్డి సతీష్ రెడ్డి గంధ్ర కములాకర్ వల్లాల శ్రీనివాస్ సురేందర్ రెడ్డి వాసిరెడ్డి నాగమల్లేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు 400 వందల అర్ టి సి బస్ పాస్ లూ పంపిని చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగారం మున్సిపల్ చెర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి హాజరై విద్యార్థులకు పాసలు పంపిణి చేశారు, వీరితో పాటు బిజెపి మున్సిపల్ అధ్యక్షులు శ్రీ బుద్దవరం వేణుగోపాల్ , కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు అక్కలా సురేష్ వినయ్ రెడ్డి బి ఎస్ ఎన్ ఎల్, రమేశ్, శ్రీకాంత్, వెంకటచారి, రమణచారి, సురేందర్ గౌడ్ అర్ టి సి సిబ్బంది చేనిగచర్ల డిపో మేనేజర్ కె కవిత డి వెంకటేష్ గారు ఎన్ ఎల్ రామరాజు, బి చక్రపాణి, స్కూల్ ఇంచార్జ్ ఎచ్ ఎం శ్రీమతి వనజరామి రెడ్డి పి ఈ టి పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# రషీద్ ఖాన్ మరో భారీ రికార్డ్

ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు వెటరన్ బౌలర్ రషీద్ ఖాన్ మరో భారీ రికార్డ్ ను సాధించాడు. తాజాగా ఈ లెగ్ స్పిన్నర్ %u%-20 క్రికెట్‌లో తన 600 వికెట్లను పూర్తి చేశాడు. 'ది హండ్రెడ్' పోటీలో అతను ఈ ఘనత సాధించాడు. మెన్స్ హండ్రెడ్ టోర్నీలో ట్రెంట్ రాకెట్స్ జట్టు తరఫున ఆడిన రషీద్ మాంచెస్టర్ ఒరిజినల్స్ తో జరిగిన మ్యాచ్ లో ఈ ఘనతను నెలకొల్పారు. ఈ మ్యాచ్ లో రషీద్ 2 వికెట్లు పడగొట్టి టి20 ఫార్మాట్‌లో 600 వికెట్లు తీసిన ప్రపంచంలో రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ లిస్ట్ లో అగ్రస్థానంలో వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ డ్వేన్ బ్రావో 630 వికెట్లతో మొదటి స్థానంలో ఉన్నారు. వీరితో పాటు సునీల్ నరైన్ (557), ఇమ్రాన్ తాహిర్ (502) మాత్రమే టీ20 క్రికెట్‌లో 500 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టారు. బ్రావో తన టీ20 కెరీర్‌లో 545 మ్యాచ్‌ల్లో 600 వికెట్లు పూర్తి చేసుకోగా.. రషీద్ 441 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనతను సాధించాడు. అక్టోబర్ 2015లో జింబాబ్వే క్రికెట్ జట్టుతో రషీద్ తన తొలి టీ20 మ్యాచ్ ఆడాడు. అతను ఇప్పటివరకు 441 టి20 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 18.25 సగటుతో, 6.47 ఎకానమీ రేటుతో 600 వికెట్లు తీసుకున్నాడు. టీ20 క్రికెట్ లో 4 మ్యాచ్ లలో 5 వికెట్లు తీశాడు. ఈ ఫార్మాట్‌లో అతని అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 17 పరుగులిచ్చి 6 వికెట్లు తీసుకున్నాడు. రషీద్ తన టి20 అంతర్జాతీయ కెరీర్‌లో 93 మ్యాచ్‌లు ఆడాడు. 14.13 సగటుతో 152 వికెట్లు తీశాడు. ఇంతలో, అతని ఎకానమీ రేటు 6.08. ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్ గా నిలిచాడు. ఈ జాబితాలో అతని కంటే ముందు న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సౌథీ మాత్రమే ఉన్నాడు. అతను 126 మ్యాచ్‌లలో 22.38 సగటుతో 164 వికెట్లు తీసుకున్నాడు. రషీద్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా%) కెరీర్ 2017లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూ=ు%)తో ప్రారంభమైంది. ఐపీఎల్‌లో 121 మ్యాచ్‌ల్లో 21.82 సగటుతో రషీద్ ఎకానమీ రేటు 6.82. తో 149 వికెట్లు సాధించాడు. ఈ కాలంలో అతని అత్యుత్తమ ప్రదర్శన 4/24. లీగ్ లో 150 వికెట్లు తీసిన 12వ బౌలర్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్ నుండి ఐపీఎల్ లో కెప్టెన్ అయిన ఏకైక ఆటగాడు.

# స్వాతంత్ర్యానంతరం రెండు పతకాలు సాధించిన మను భాకర్



పారిస్ ఒలింపిక్స్‌లో భారత జోడీ మను భాకర్, సరబ్జోత్ సింగ్ చరిత్ర సృష్టించారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ షూటింగ్ ఈవెంట్‌లో మను, సరబ్జోత్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. కొరియా జోడీని భారత షూటర్లు ఓడించారు. అంతకుముందు ఆదివారం, మను భాకర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న విషయం తెలిసిందే. తాజాగా తన ఖాతాలో మరో పతకం యాడ్ అయ్యింది. ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళా షూటర్‌గా రికార్డ్ సృష్టించిన మను..ఒలింపిక్స్‌లో రెండు పతకాలను గెలుచుకున్న మొదటి క్రీడాకారణిగా మరో చరిత్ర సృష్టించింది. భారత స్టార్ జోడీ 16-10 తేడాతో దక్షిణ కొరియాకు చెందిన లీ ఒన్హో, ఓ ఏ జిన్‌పై విజయం సాధించింది. భారతదేశానికి ఇది



చారిత్రాత్మక ఘట్టం. ఇంతకుముందు ఏ షూటర్ షూటింగ్‌లో రెండు పతకాలు సాధించలేదు. కానీ మను అద్భుతాలు చేసింది. ఈ విధంగా, స్వాతంత్ర్యం తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా మను భాకర్ నిలిచింది. బ్రిటీష్‌లో జన్మించిన భారత ఆటగాడు నార్మన్ ప్రిచర్డ్ 1900 ఒలింపిక్స్‌లో 200 మీటర్ల స్ప్రింట్, 200 మీటర్ల హర్డిల్స్‌లో రజత పతకాలు సాధించాడు. అయితే ఆ ఘనత స్వాతంత్ర్యానికి ముందే సాధించబడింది. పతకం సాధించిన అనంతరం సరబ్‌జోత్ సింగ్ మాట్లాడుతూ.. ఇది గర్వించదగ్గ క్షణమని పేర్కొన్నాడు. మేము సంతోషంగా ఉన్నాము. కానీ ఇది కఠినమైన పోరాటం. మరోవైపు మను కోరిక నెరవేరిందన్నాడు. అతని ఆనందం వెల్లివిరిసింది.

# గెలుపు క్రెడిట్‌ని మిత్రుడికిచ్చిన సరబ్జోత్

జులై 30 .. పారిస్ ఒలింపిక్ లో భారత క్రీడాకారులు చరిత్ర సృష్టించిన రోజు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ కాంస్య పతక పోరులో సరబ్జోత్ సింగ్-మను భాకర్ సింగ్ కలిసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఒలింపిక్స్‌లో భారత్ ఇప్పటి వరకు రెండు పతకాలు సాధించింది. విశేషమేమిటంటే షూటింగ్‌లో మాత్రమే భారత్‌కు రెండు పతకాలు దక్కాయి. నాల్గవ రోజు, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ఈ రోజు (జూలై 30) కాంస్య పతక పోరులో సరబ్‌జోత్ సింగ్, మను భాకర్ కలిసి ఆడారు. ఇది సరబ్‌జోత్‌కు తొలి ఒలింపిక్ పతకం. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా మను భాకర్ నిలిచింది. 22 ఏళ్ల సరబ్జోత్ 30 సెప్టెంబర్ 2001న అంబాలా (హర్యానా)లో జన్మించాడు. తొలిసారిగా ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న సరబ్‌జోత్.. కేవలం 13 ఏళ్ల వయసులో షూటింగ్ ప్రారంభించాడు. సమ్మర్ క్యాంప్ సమయంలో కొంత మంది పిల్లలు ఎయిర్ గన్‌లను తాత్కాలికంగా కాల్చడం సరబ్‌జిత్ చూశాడు. ఆ తర్వాత అతను ఈ క్రీడను కొనసాగించాలని నిర్ణయించుకున్నాడు. ఆ తర్వాత షూటింగ్‌లో అతని ప్రయాణం మొదలైంది. ఆ



తర్వాత అంబాలాలోని ఏఆర్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్‌లో శిక్షణ ప్రారంభించాడు. సరబ్‌జిత్ తన తండ్రి జితేంద్రను తన అతిపెద్ద రోల్ మోడల్‌గా భావిస్తాడు. సరబ్‌జిత్ తన విజయానికి క్రెడిట్ తన స్నేహితుడు ఆదిత్య మల్రాకి ఇచ్చాడు. ఆదిత్య మొదటి రోజు నుంచి తనతో ఉన్నాడని, తన జీవితంలోని ప్రతి దశలో తనకు స్ఫూర్తినిచ్చాడని సరబ్జోత్ చెప్పాడు.

# ముగిసిన మాక్స్‌వెల్-ఆర్సీబీ బంధం!

ఐపీఎల్ మెగా వేలానికి అన్ని ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. నలుగురు నుంచి అయిదుగురు కంటే ఎక్కువ ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అవకాశం లేదని సమాచారం అందడంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. పునాదులతో సహా నూతన జట్టును నిర్మించాలని కొన్ని ఫ్రాంచైజీలు ఆటగాళ్లతో పాటు కోచింగ్ స్టాఫ్‌కు గుడ్‌బై చెబుతున్నారు. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ తమ కోచ్ రికీ పాంటింగ్‌తో ఒప్పందానికి ముగింపు పలికింది. త్వరలో కొత్త కోచ్‌ను ప్రకటిస్తామని తెలిపింది. మరోవైపు పంజాబ్ కింగ్స్ కూడా కోచింగ్ సిబ్బందిని మార్చాలని నిర్ణయించుకుంది. అయితే ఈ నేపథ్యంలో గెల్ మాక్స్‌వెల్ గురించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. మాక్సీ-ఆర్సీబీ బంధం ముగిసిందని జోరుగా ప్రచారం సాగుతోంది. సోషల్ మీడియాలో ఆర్సీబీని మాక్స్‌వెల్ అన్‌ఫాలో కొట్టడంతో ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చింది. విధ్వంసకర బ్యాటర్ మాక్స్‌వెల్‌ను ఆర్సీబీ 2021 వేలంలో రూ.14.25 కోట్లకు దక్కించుకుంది. ఆ తర్వాత ఏడాది జరిగిన మెగా వేలానికి ముందు రూ.11 కోట్ల ఒప్పందంతో రిటైన్డ్ చేసుకుంది. 2021 సీజన్‌లో 513 పరుగులతో సత్తాచాటిన మాక్సీ ఆ తర్వాత 301, 400 పరుగులతో అంచనాలను అందుకోలేకపోయాడు. ఇక 2024 సీజన్‌లో అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. 10 మ్యాచ్‌ల్లో కేవలం 52 పరుగులే చేశాడు. ఈ నేపథ్యంలో మాక్స్‌వెల్‌పై వేటు వేశారని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మాక్సీ స్థానంలో యువ ఆల్‌రౌండర్ విల్ జాక్స్‌ను జట్టులో కొనసాగించాలని ఆర్సీబీ ఫ్రాంచైజీ భావిస్తుందని రాసుకొచ్చింది. కాగా, ఇటీవల జరిగిన మేజర్ క్రికెట్ లీగ్-2024లో మాక్సీ ఫామ్‌లోకి వచ్చాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే మాక్సీ సోషల్ మీడియాలో అంతకుముందు ఆర్సీబీని ఫాలో అవుతాడా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. కానీ ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేశాడని ప్రచారం సాగుతోంది. మరోవైపు కేఎల్ రాహుల్ ఆర్సీబీలోకి వస్తాడని వార్తలు వస్తున్నాయి. ఈ విషయాలపై స్పష్టత రావాలంటే మరికొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.




# చరిత్ర సృష్టించిన టేబుల్ టెన్నిస్ స్టార్

ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత టేబుల్ టెన్నిస్ స్టార్ మనిక బాత్రా చరిత్ర సృష్టించి దేశం గర్వించేలా చేసింది. 16వ రౌండ్‌కు అంటే ప్రీ-క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. ఫ్రాన్స్‌కు చెందిన ప్రితికా పవాడేపై 4-0తో విజయం సాధించిన ఆమె ఇప్పుడు పతకం సాధించే దిశగా ముందుకు సాగుతోంది. ఆమె తన ఆటతో మాత్రమే కాకుండా స్టైల్‌తో కూడా అభిమానులను మెస్మరైజ్ చేస్తోంది. మనిక నిజజీవితంలో చాలా స్టైలిష్‌గా ఉంటుంది. దానికి సంబంధించిన రుజువును ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కూడా చూడవచ్చు. వెస్ట్రన్ అయినా, ట్రెడిషనల్ అయినా ప్రతి లుక్ లో ఆమెను చూస్తుంటే అందాల రాణిలా కనిపిస్తుంది. ఆమె అందం ముందు బాలీవుడ్ అందాలు కూడా తేలిపోతాయంటే నమ్మాలి. మైదానంలో తన ఆటతో ప్రజల హృదయాలను గెలుచుకున్నప్పటికీ, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా అద్భుతమైనది. ఒలింపిక్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న మొదటి టేబుల్ టెన్నిస్ ప్లేయర్‌గా నిలిచిన మనిక బాత్రా భారత క్రీడాభిమానుల హృదయాలను గెలుచుకుంది.



# నేడు ఫ్రాంచైజీలతో బీసీసీఐ మీటింగ్



ఐపీఎల్ ఫ్రాంచైజీలతో బీసీసీఐ బుధవారం సమావేశం కానుంది. వాంఖడే స్టేడియం కాంప్లెక్స్‌లో రేపు రాత్రి 7.30 గంటలకు మీటింగ్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ మెగావేలంతో పాటు కీలక నిబంధనలపై చర్చించనున్నారు. సమావేశం ఎజెండాలో అయిదు పాయింట్లు ఉన్నాయి. వాటిపై అన్ని ఫ్రాంచైజీల అభిప్రాయాలను తీసుకుని బీసీసీఐ తుది నిర్ణయం తీసుకోనుంది. ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనున్న విషయం తెలిసిందే. గత నిబంధనల ప్రకారం ఈ మెగా ఆక్షన్‌లో సొంతం చేసుకున్న ఆటగాళ్లు ఒప్పందం మేరకు మూడేళ్ల పాటు ఫ్రాంచైజీతో కొనసాగాలి. అయితే నాలుగు నుంచి ఐదేళ్లకు ఒకసారి మెగా వేలం నిర్వహించాలని బీసీసీఐకి కొన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు కోరుతున్నాయి. కానీ మూడేళ్లకు ఒక్కసారి జరిగే పద్ధతినే కొనసాగించాలని బీసీసీఐ భావిస్తుంది. సమావేశంలో జరిగే అయిదు పాయింట్లు ఏంటంటే.. ఐపీఎల్ ప్లేయర్ నిబంధనలపై చర్చ: ఈ పాయింట్‌పై సుదీర్ఘ చర్చ జరుగుతుంది. ప్లేయర్ల రిటెన్షన్ జాబితా, రైట్ టూ మ్యాచ్ కార్డు గురించి చర్చిస్తారు. కొత్త ఫ్రాంచైజీలు గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ రావడంతో గత మెగా వేలంలో రైట్ టూ మ్యాచ్ కార్డ్ రూల్‌ను తొలగించారు. ఈసారి తిరిగి తీసుకురావాలని ఫ్రాంచైజీలు ఒత్తిడి చేస్తున్నాయి. అలాగే రిటైన్డ్ ప్లేయర్ల పరిమితిని కనీసం అయిదుకు పెంచాలని కోరుతున్నాయి. వీటిపై నిర్ణయం తీసుకున్నారు. మొదటి పాయింటులోనే ఆటగాళ్ల జీతం పరిమితి, ప్లేయర్ ట్రేడింగ్, క్యాప్డ్-అన్‌క్యాప్డ్ ప్లేయర్ల గురించి చర్చించనున్నారు. ప్రతి సీజన్‌లో సత్తాచాటే ప్లేయర్లకు ఇంక్రిమెంట్లు గురించి కూడా మాట్లాడనున్నారు. ఈ పాయింటుపై చర్చతోనే ఐపీఎల్ మెగా వేలం విధివిధానాల దాదాపు ఖరారైపోతాయి. ఇక రెండో పాయింటు విదేశీ ప్లేయర్ల గురించి. తుదిజట్టులో విదేశీ ఆటగాళ్ల సంఖ్య, వాళ్లపై విధించే పన్ను ఇతరత్రా విషయాలు చర్చలోకి వస్తాయి. మూడో పాయింట్.. ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనపై. దీనిపై చర్చ ఎక్కువసేపు సాగనుంది. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తొలగించాలని పెద్దఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఆల్‌రౌండర్లకు భవితవ్యంపై ఇది ప్రభావం చూపుతుందని, రూల్‌ను తీసివేయాలని స్టార్ క్రికెటర్లు సైతం పేర్కొన్నారు. అయితే ఈ రూల్‌తో జట్టులో ఓ దేశీయ ప్లేయర్‌కు ఛాన్స్ వస్తుందని సపోర్ట్ కామెంట్లు కూడా ఉన్నాయి. మరోవైపు బ్రాడ్‌కాస్టర్స్ రూల్‌కు మద్దతు ఇస్తున్నారు. ఇక చివరి రెండు పాయింట్లు పూర్తిగా వాణిజ్యానికి సంబంధించినవి. ఐపీఎల్ గేమింగ్ రైట్స్, ఐపీఎల్ ప్రధాన వర్తకం గురించి లోతుగా చర్చించనున్నారు.

# గద్దర్ అవార్డులపై టాలీవుడ్ మౌన్

**- సిఎం రేవంత్ రెడ్డి అసహనం**



తెలుగు చలనచిత్ర పరిశ్రమ టాలీవుడ్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గద్దర్ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి స్పందన లేకపోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ కొత్త కార్యక్రమాన్ని ఎలా సమర్ధవంతంగా అమలు చేయాలనే దానిపై అభిప్రాయాన్ని, సూచనలను అందించాలని తెలుగు చిత్ర పరిశ్రమను సీఎం రేవంతరెడ్డి కోరారు. అయితే ఈ విషయంపై సినీ పరిశ్రమ మౌనంగా ఉందని ఆయన అన్నారు.ప్రముఖ తమిళ రచయిత, ఉద్యమకారుడు శివశంకరికి 'విశ్వంభర డాక్టర్ సి. నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం' ప్రదానం సందర్భంగా రేవంత రెడ్డి కామెంట్స్ చేశారు. 'తెలుగు చిత్ర పరిశ్రమలో చేసిన కృషికి, విజయాలకు గౌరవంగా గద్దర్ అవార్డులను ప్రకటించాం. దీనిపై కార్యచరణ సిద్ధం చేయమని పరిశ్రమను కోరాం. సినీ పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం బాధాకరం' అని ముఖమంత్రి అన్నారు.

# రాయన్‌లో ఆకట్టుకున్న ధనుష్: మహేశ్ బాబు



ధనుష్ హీరోగా సందీప్ కిషన్, విజయ్ కాళిదాసు, దుషారా విజయన్, ఆపర్ణ బాలమురళి ప్రధాన పాత్రదారులుగా నటించిగా ఇటీవల థియేటర్లలో విడుదలై కలెక్షన్ల సునామీ సృష్టిస్తోన్న చిత్రం 'రాయన్' విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతున్నది. ఈ చిత్రాన్ని కథానాయకుడు ధనుష్ స్వయంగా రచన చేసి దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ప్రేక్షకుల నుంచే కాకుండా తెలుగు, తమిళ సినీ సెలబ్రిటీల నుంచి కూడా ఊహించని విధంగా రెస్పాన్స్ వస్తోంది. సినిమాను పొగుడుతూ తమ తమ సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టులు పెడుతున్నారు.. తాజాగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఈ రాయన్ సినిమాను తిలకించి మూవీ గురించి తన అభిప్రాయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. రాయన్ సినిమా అసాంతం ధనుష్ తన నటనతో ఆకట్టుకున్నాడని అంతేగాక బ్రిలియంట్‌గా డైరెక్ట్ చేశాడని ప్రకాశ్ రాజ్, సందీప్ కిషన్, ఎస్జే సూర్య ఇతర నటీనటులు అదర్భుతంగా నటించారని, మ్యాస్ట్రో రెహమాన్ సంగీతం ఎలక్ట్రిఫైయింగ్ ఉందని ఇది ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అంటూ చిత్రంపై పొగడ్తల వర్షం కురిపించారు. ÷ఖనికి ధనుష్ స్పందిస్తూ మీరు మా రాయన్ సినిమాను చూడడం ప్రశంసించడం హృదయాలను తట్టింది, మా టీమ్ అంతా థ్రిల్ ఫీలయ్యామని అన్నారు. ఎస్జే సూర్య మీ ట్వీట్ మాకు ఎంతో సపోర్టింగ్ ఉంది లవ్లీ ట్వీట్ లవ్ యూ బాబు గారు అంటూ రీ ట్వీట్ చేయగా సందీప్ కిషన్ , అపర్ణ బాల మురళిలు కృతజ్ఞతలు తెలిపారు.



# తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ

రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమా ఈ ఆగస్టు 15న విడుదలకి సిద్ధం అవుతోంది. హరీష్ శంకర్ దర్శకుడు, ఈ సినిమా అజయ్ దేవగన్ నటించిన హిందీ సినిమా 'ది రైడ్' సినిమాకి అనువాదం. ఈ సినిమా తరువాత రవితేజ దర్శకుడు గోపీచంద్ మలినేనితో సినిమా చెయ్యడానికి ఒప్పుకున్నారు. వారిద్దరి కాంబినేషన్ లో ఇది నాలుగో సినిమా. ఇంతకు ముందు వారిద్దరూ కలిపి 'డాన్ శీను', 'బలుపు', 'క్రేక్' సినిమాలు చేశారు. ఇప్పుడు వీరిద్దరూ కలిపి నాలుగో సినిమాకి శ్రీకారం చుట్టారు, ఇందులో శ్రీలీల కథానాయిక. ఈ సినిమా తరువాత రవితేజ ఇంకొక సినిమా కూడా ఒప్పుకున్నారని తాజా సమాచారం. 'నేను శైలజ' లాంటి మంచి విజయాన్ని అందించిన కిషోర్ తిరుమల ఈ సినిమాకి దర్శకుడిగా పని చేస్తారని తెలుస్తోంది. కిషోర్ తిరుముల చివరి సినిమా 'ఆడవాళ్ళు మీకు జోహార్లు', శర్వానంద్ ఇందులో కథానాయకుడు. ఇది 2022లో వచ్చింది. ఆ తరువాత కిషోర్ తిరుమల తన కథపై పనిచేస్తూ వున్నారని, ఈమధ్యనే రవితేజకి కథని వినిపించడం జరిగిందని కూడా తెలిసింది. కథ నచ్చి రవితేజ సినిమా చెయ్యాలని నిర్ణయించుకున్నట్టుగా కూడా తెలుస్తోంది. అయితే ఈ సినిమాని ఎవరు నిర్మిస్తారు అనే విషయం కూడా కొన్ని రోజుల్లో తెలియనుంది చెపుతున్నారు. కిషోర్ తిరుమల మంచి దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు, అలాగే క్లీన్ సినిమాలు నిర్మిస్తారని కుటుంబం అంతా చూసీ విధంగా వుంటాయి. కిషోర్ మంచి రచయిత కూడాను. ఇప్పుడు కిషోర్ తిరుమల, రవి తేజ కాంబినేషన్ లో రాబోయే ఈ సినిమా ఒక మంచి కుటుంబ కథా చిత్రంగా ఉండబోతోందని అంటున్నారు.

# తెలుగులో శ్రీలీల దూకుడు

తెలుగు నాట వరుస భారీ సినిమాలతో దూసుకుపోతోంది అచ్చ తెలుగు సోయగం శ్రీలీల ఈ యేడు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ముద్దగుమ్మ ఈమధ్య సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి తన ఎడ్యుకేషన్ పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో సెలవు లభించినప్పుడల్లా విహార యాత్రలు చేస్తోంది. ప్రైవేట్ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటోంది. ÷ాజాగా శ్రీలీల ఓ మ్యాగ్జిన్ కోసం బంగారు వర్ణం డ్రెస్‌లో దర్శనమిచ్చి అహుతులను షాక్‌కు గురి చేసింది.ఇంతకుముందు కన్నా కాస్త గ్లామర్‌ను జత చేసి హోయలు పోతూ తన అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



# తంగలాన్ చిత్రీకరణలో చర్మ సమస్యలు

**అనుభవనాలను వివరించిన మాళవిక**

పా.రంజిత్ దర్శకత్వంలో చియాన్ విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' చిత్రంలో నటించడం వల్ల చర్మ వ్యాధుల బారిన పడినట్టు మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ తెలిపారు. బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా.. దర్శకుడు పా.రంజిత్ కు చెందిన నీలం ప్రొడక్షన్‌తో కలిసి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో తెరకెక్కించారు. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ బంగారు గనుల్లో పనిచేసే తమిళ కూలీల ఇతివృత్తంతో పీరియాడికల్ మూవీగా దర్శకుడు పా.రంజిత్ రూపొందించారు. ఈ సినిమా నిర్మాణంలో ఎదురైన అనుభవాలను మాళవిక మోహనన్ తాజాగా వివరించారు. 'ఈ మూవీలో వైవిధ్యభరితమైన పాత్రలో నటించాను. వేషధారణ కూడా అలాగే ఉంటుంది. ప్రతి రోజూ మేకప్ వేసుకునేందుకు కనీసం నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టేది. ఎర్రటి ఎండల్లో ఈ సినిమా షూటింగ్ జరిగింది. సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే నేత్ర సమస్యలతో పాటు చర్మవ్యాధులతో ఇబ్బంది పడ్డాను. దీనికి కారణం.. మండిపోయే ఎండలు. పాత్ర కోసం వాడిన దుస్తులు. వేసిన మేకప్. దాదాపు ఐదారు మంది స్కిన్ స్పెషలిస్టుల (వైద్యులు)ను సంప్రదించాల్సి వచ్చింది' అంటూ మాళవిక మోహనన్ ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తనకు ఎదురైన అనుభవాలను వివరించారు.



# థగ్‌లైఫ్‌లోకి నాజర్, అభిరామి

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే ఇందులో బడా స్టార్స్ నటిస్తుండగా.. తాజాగా మరో ఇద్దరూ నటీనటులు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. సీనియర్ నటుడు నాజర్, అభిరామి ఈ చిత్రంలో నటించనున్నట్లు తెలుపుతూ నిర్మాణ సంస్థలు రాజ్‌కమల్ ఫిల్మ్స్, మద్రాస్ టాకీస్ సంస్థలు పోస్టర్లు షేర్ చేశాయి. కమల్‌హాసన్ చిత్రంలో మరోసారి భాగం కావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని అభిరామి తెలిపారు. 2004లో ఆమె కమల్ హాసన్ సినిమా 'విరుమండీ'లో నటించారు. మళ్లీ 20 ఏళ్లకు ఆయన చిత్రంలో అవకాశం రావడం.. అదీ మణిరత్నం దర్శకత్వంలో చేస్తుండడం కలలా ఉందన్నారు. నిర్మాణ సంస్థ పోస్ట్‌ను రీ షేర్ చేసిన అభిరామి 'కలలు కనడం ఎప్పటికీ ఆపకండి? ఎందుకంటే ఏదో ఒకరోజు అవి నిజమవుతాయి' అని రాసుకొచ్చారు.ప్రస్తుతం ఆమె నాని హీరోగా తెరకెక్కుతోన్న 'సరిపోదా శనివారం'లోనూ నటిస్తోంది. థగ్‌లైఫ్ కథ విషయానికొస్తే.. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందుతోంది. 'నాయకన్' లాంటి హిట్ తర్వాత కమల్‌హాసన్ – మణిరత్నం కాంబోలో 36 ఏళ్లకు వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో దీనిపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇందులో త్రిష కథానాయిక. అలీ ఫజల్, పంకజ్ త్రిపాఠీ, శింబు మలయాళ నటుడు జోజు జార్జ్, హీరో గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మీ ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఎ.ఆర్.రెహమాన్ స్వరకర్త.

